01ATP29FF_01ATP29FF.qxd 29-10-2024 PM 11:02 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 30 అక్టోబర్ 2024 | పేజీలు : 04


### కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో

# అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపి, కలెక్టర్, జెడ్పి చైర్‌పర్సన్, తదితరులు

- కేంద్రం, రాష్ట్రం నుండి జిల్లాకు ఎక్కువ నిధులు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలి
- అనంతపురం ఎంపి, దిశ చైర్మన్ అంబికా లక్ష్మినారాయణ
- కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని అనంతపురం ఎంపి, దిశ చైర్మన్ అంబికా లక్ష్మినారాయణ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపి అంబికా లక్ష్మినారాయణ అధ్యక్షతన నిర్వహించగా సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంఎల్‌సి శివరామిరెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ వసీం, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్‌ఒ ఏ.మలోల, జెడ్‌పి సిఇఒ వెంకటసుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలయికతో ఏర్పడిన ఎన్‌డిఎ ప్రభుత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతోందని కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. దేశంలో అత్యల్ప వర్షపాతం నమోదు కావడంలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో వుందని కేంద్రం నుండి రాష్ట్రానికి వస్తున్న నిధులు సకాలంలో ఖర్చు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలులో ఏవైనా లోటుపాట్లు వుంటే తమకు తెలియచేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యానశాఖ ద్వారా రైతులకు అందిస్తున్న పథకాలపై జిల్లా స్థాయిలో కాకుండా మండల స్థాయిలో కూడా రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలన్నారు. రైతులు పండించిన ఉద్యాన పంటలను ఇతర ప్రాంతాలకు తరలించి వారు మరింత లాభాలు పొందేందుకు గాను కిసాన్ రైలు నడపాలని రైల్వేశాఖ జనరల్ మేనేజర్‌ని అడిగామన్నారు. జిల్లా నుండి మళ్లీ కిసాన్ రైలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. జలశక్తి అభియాన్ కింద గుత్తికోటలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. పర్యాటక ప్రాంతాలు, ఆలయాల వద్ద ప్లాస్టిక్ రహిత జోన్లుగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ప్రధాన కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి ఎంపి నిధులతో విశ్రాంతి భవనం ఏర్పాటుపై ప్రతిపాదనలు ఇదివరకే కోరడం జరిగిందన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి 75,967 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 35 వేల వరకు మాత్రమే పూర్తయ్యాయని, లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణం జరగడంలేదని వాటిని ఈ ఏడాది డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద సోలార్ రూఫ్‌టాప్‌ను నిర్మించుకోవడంపై అద్దెకున్న గృహస్తులు ఆసక్తి చూపుతున్నప్పటికి ఆ గృహ యజమానులు ఒప్పుకోవడం లేదన్నారు. ప్రత్యేకించి ఆ గృహ యజమానులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారితో ఎంఇయు కుదుర్చుకునేలా చర్యలు తీసుకోవాలని తద్వారా జిల్లాలో ఆ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశం వుంటుందని ఎంపి అధికారులకు సూచించారు.

**కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకోవాలి : కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకుని లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఆయా పథకాల అమలులో స్వల్పకాలిక దీర్ఘకాలిక కార్యక్రమాలను రూపొందించుకుని పూర్తి స్థాయిలో లక్ష్యాలను చేరుకునేందుకు అర్హత కలిగిన లబ్దిదారులకు లబ్ది చేకూర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాల వల్ల పంట నష్టం కలిగిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు కేంద్ర కరువు బృందాలు జిల్లాకు రావడం జరుగుతుందని వారు క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి పరిహారాలు అందిస్తారన్నారు. నష్టపోయిన రైతుల వివరాలు సవివరంగా తీసుకోవాలని ఆ రైతులకు బ్యాంకు ఖాతాలు, ఆధార్‌తో లింకు అయ్యేలా కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామి పథకం ద్వారా నడిమివంక మరువవంక, తడకలేరు, పండుమేరు ప్రాంతాల్లో వివిధ రకాల నీటి సంరక్షణ పనులు చేపట్టాలన్నారు. ఈ వంకలను జలశక్తి అభియాన్ పథకంలో చేర్చి పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో వివిధ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు పనివేళల్లో తప్పనిసరిగా అందుబాటులో వుండాలన్నారు. సూర్యఘర్ పథకం పట్టణ ప్రాంతాల్లో సైతం అమలయ్యేలా ఆ ప్రాంత మున్సిపల్ కమీషనర్లు సమన్వయం చేసుకుని ఆ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి - జెడ్‌పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ**

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు వేరుశనగ, వరి పంటలు నష్టం జరిగిందని, పశువులు మృతి చెంది పాడి రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులందరిని ఆదుకోవాలన్నారు. ఈ నక్రాప్ బుకింగ్ చేసుకున్న వారికి నష్టపరిహారం అందిస్తున్నారా అనేది వ్యవసాయాధికారులు తెలపాలన్నారు. జాతీయస్థాయిలో పంట ఉత్పత్తులు అమ్ముకునేందుకు కిసాన్ రైలు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని అతిసార, డయేరియా వ్యాధ్యులు వస్తున్నాయని వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు.

**వ్యవసాయ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించాలి - ఎంఎల్‌సి శివరామిరెడ్డి**

ఎంఎల్‌సి శివరామిరెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంట సాగు తగ్గుతోందని వ్యవసాయశాఖ పరిధిఒ అమలు చేస్తున్న కార్యక్రమాల పట్ల రైతులకు తెలియచేయడంలేదని అవగాహన కల్పించాలన్నారు. అనంతరం నగర మేయర్ వసీం మాట్లాడుతూ నగరంలో వున్న నడిమివంక, మరువ వంకల్లో వర్షాలు వచ్చిన ఎలాంటి ఇబ్బందికి ఆస్కారం లేకుండా శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆయా వంకల విస్తీర్ణతపై సర్వే చేసి రజాక్‌నగర్, ఇతర ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించాలన్నారు. సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని అవసరమైన మందులు అందుబాటులో వుంచాలని విస్తరణ పనులు పూర్తి చేయాలని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, సిపిఒ అశోక్‌కుమార్, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఈబి.దేవి, జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ఎన్‌టిఆర్ వైద్య ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఏపిఎస్‌పిడిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, డ్వామా పిడి సలీంబాషా, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు, డిఎస్ఒ వెంకటేశ్వర్లు, డిసిఒ అరుణకుమారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఇ విశ్వనాథరెడ్డి, డిఇఒ ప్రసాద్‌బాబు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిటిడబ్ల్యుఒ రామాంజినేయులు, సర్వే ఏడి రూప్లనాయక్, రెడ్స్ సంస్థ భానుజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు పాల్గొన్నారు.

# పన్నుల బకాయిల వసూళ్లలో రాజీపడొద్దు మంత్రి సవిత



మాట్లాడుతున్న మంత్రి సవిత

**పెనుకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**

మున్సిపాలిటి పరిధిలో పన్నులు మసూలు చయడంలలో రాజీపడే అవసరమే లేదని మున్సిపల్ అధికారులకు రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత హితువు చెప్పారు. పట్టణ అభివృద్ధి ముఖ్యమని అభివృద్ధి పనులు చేపట్టాలంటే నిధులు అవసరమని అందుకోసం అన్ని రకాల పన్నులను కఠినంగా వసూలు చేయాలని సూచించారు. శ్రీకృష్ణదేవరాయల, బాబయ్య స్వామి ఉరుసు ఉత్సవాలను త్వరలో నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలలో మంగళవారం నిర్వహించిన పాలక వర్గ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. మున్సిపాల్టీలో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కియా వంటి పరిశ్రమలు ప్రస్తుతం పెనుకొండలో ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలను తీసుకురానున్నామని, ఈ నేపథ్యంలో పట్టణంలో మౌళిక వసతుల కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెనుకొండలో సరైన మౌళిక వసతులు లేకపోవడం వల్ల ఉద్యోగులు, ఇతరులు అనంతపురం, పుట్టపర్తి వంటి ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారన్నారు. పట్టణంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీల సౌకర్యాలు కల్పిస్తే, పెనుకొండలోనే నివాసం ఉండడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇదే విషయమై ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామనని, పెనుకొండలో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయింపునకు ఆయన సుముఖం వ్యక్తం చేశారని తెలిపారు.

**దాతల సాయం తీసుకోండి...**

కేవలం ప్రభుత్వమిచ్చే నిధులపైనే ఆధారపడకుండా, సీఎస్ఆర్ ఫండ్స్, విరాళాల సేకరణపై వినియోగంపై దృష్టి సారించాలని మున్సిపల్ అధికారులకు ఆమె సూచించారు.

# 5 ఏళ్లలో స్వర్ణాంధ్ర 2047 విజన్ సాధిద్దాం

- ప్రజలకు ఉపయోగపడేలా స్టూడెంట్స్‌ల రీసెర్చ్ జరగాలి
- విద్యార్థులు చేసే పరిశోధన ఫలితాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి
- గోరంట్ల మండలం బెస్ట్ యూనివర్సిటీలో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్







సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చేతన్, సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

**గోరంట్ల, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

స్వర్ణాంధ్ర-2047 విజన్ కింద రానున్న ఐదేళ్లలో వివిధ రంగాల్లో జిల్లా 15 శాతం మించి స్థూల ఉత్పాదన సాధన లక్ష్యంగా జిల్లా విజన్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయుచున్నామని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం గోరంట్ల మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో స్వర్ణాంధ్ర-2047 విజన్ కింద కార్యక్రమాల అమలుపై విద్యార్థుల పాత్రపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర-2047 దృష్టితో శ్రీసత్యసాయి జిల్లా కార్యాచరణన ప్రణాళికలు అమలు చేస్తున్నామని విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేయడంలో జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఒక స్థిరమైన, సమగ్రమైన పద్ధతిలో సమగ్ర అభివృద్ధిని సృష్టించే దృక్పథం మేము మీ విద్యాసంస్థను మరుగైన పరిశోధనలో నిమగ్నం చేయాలనుకుంటున్నామని మరియు ఊహించిన విధంగా దృష్టిని సాధించడంలో సహకారం అందించాలనుకుంటునాన్మని వ్యవసాయం, ఉద్యానవనం, పారిశ్రామిక పెట్టుబడులు, పర్యాటకం, బెంగుళూరుకు సమీపంలో వుండడం వల్ల జిల్లాకు అపారమైన సామర్థ్యం వుందని మీకు తెలుసు. నైపుణ్యాభివృద్ధిలో మీ భాగస్వామ్యం 15+ వృద్ధిని సాధించడానికి జిల్లా అధిక సంభావ్య రంగాలతో నిర్దిష్ట అంశాలపై మీ విద్యార్థి ప్రాజెక్టుల్ల పరిశోధన కోసం మేము ఎదురుచూస్తామన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా మీ పరిశోధన ఫలితాలు వుండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి మన ముందున్న ప్రధాన కర్తవ్యమన్నారు. 2047 నాటిని ప్రజల తలసరి ఆదాయం 45 వేల డాలర్లతో 15 శాతం గ్రోత్ రేటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 విజన్ పుస్తకాన్ని చేపట్టిందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించే అంశాలతో శిక్షణ కార్యక్రమాలు ప్రతి నెలా రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించాలని నిర్ణయించారు.

జిల్లాలో స్థూల ఉత్పత్తిని పెంచేందుకు దోహదం అవుతున్న 14 ప్రభుత్వ శాఖల ద్వారా రానున్న 2024-29 ఐదేళ్ల కాలంలో అభివృద్ధి సామర్థ్యాలను గరిష్ట స్థాయిలో సద్వినియోగం తెచ్చేవిధంగా లక్ష్యాలను నిర్దేశించుకుంటూ విజన్ కార్యాచరణ అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ చైర్మన్ భరత్‌లాల్‌మీనా, డాక్టర్ రూప వాసుదేవన్, గోరంట్ల తహశీల్దార్ మారుతిప్రసాద్ పాల్గొన్నారు.

# కౌన్సిలర్లుగా ఉన్నామని గుర్తించండి..!



సమావేశంలో మాట్లాడుతున్న వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి

- ఇన్‌చార్జ్‌లమంటూ టిడిపి నాయకుల పెత్తనం ఏంటి
- సమాచారం లేకుండా వార్డుల్లో పనులు ఎలా చేస్తారు
- కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్ల ఆవేదన

**గుంతకల్లు, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

పట్టణంలోని పలు వార్డుల్లో కొందరు టిడిపి నాయకులు వార్డు ఇన్‌చార్జ్‌లమంటూ పెత్తనం చెలాయిస్తున్నారని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్లుగా తాము వుండగా ఇన్‌చార్జ్ పెత్తనం ఏంటని మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, దోనిముక్కల కౌన్సిలర్ దర్గా చెన్నమ్మ ప్రశ్నించారు. ఈ సాంప్రదాయం మంచికాదని ఆయా సచివాలయాల పరిధిలోని అడ్మిన్లకు చెప్పి సమస్యను చక్కదిద్దాలని చైర్‌పర్సన్ భవానిని కోరారు. కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం చైర్‌పర్సన్ భవాని అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశభవనంలో జరిగింది. పనులతో పాటు కౌన్సిలర్లకు తెలియకుండా సమస్యలు ఎలా పరిష్కరిస్తారని కమీషనర్ నయీమ్‌అహమ్మద్‌ను నిలదీశారు. తమ వార్డుల్లో డ్రైనేజి అస్తవ్యస్తంగా వుందని అధికారులు ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోలేదని కౌన్సిలర్ సాయిపోగు రంగమ్మ వాపోయారు. మున్సిపల్ కాంట్రాక్ట్ పనులు ఒకే వ్యక్తికి (హఫీజ్‌ఖాన్) ఇవ్వడం తగదని ఇచ్చిన పనులే ఆయన సక్రమంగా చేయడం లేదని కౌన్సిలర్ పవన్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ విక్రయాలు యధేచ్ఛగా జరుగుతున్నాయని అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణమని కౌన్సిలర్ కృపాకర్ అన్నారు. ప్లాస్టిక్ విక్రయదారులకు నోటీసులు జారీ చేసి కొంత సమయం ఇచ్చిన తరువాత జరిమానాలు విధించాలని కోరారు. 7వవార్డు కౌన్సిలర్ లింగన్న మాట్లాడతూ గత వైకాపా ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట వేస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్, ఎంఇ నీలాకృష్ణప్రసాద్, డిఇ సురేష్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఎస్.శ్రీనివాసులు, మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ సత్తార్‌వలి, ఏఇ హరికృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కదిరి మున్సిపల్ కమిషనర్‌కు పిఎం స్వానిధి అవార్డు



రాష్ట్ర పురపాలక మంత్రిచే అవార్డు అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్ సురేష్‌కుమార్

**కదిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

కదిరి మున్సిపల్ కమిషనర్ కె.కిరణ్‌కుమార్‌కు పిఎం స్వానిధి అవార్డును రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ శాఖ మంత్రి చేతులు మీదుగా అందుకున్నారు. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కిరణ్‌కుమార్‌కు అవార్డులు అందజేశారు. 2023-24 సంవత్సరానికి ఏపి మెప్మా ఆధ్వర్యంలో పిఎం స్వానిధి పథకం కింద రుణాలు మంజూరు, రికవరీలు చేసినందుకు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు కిరణ్‌కుమార్‌కు ఈ అవార్డు అందజేశారు. ఈ పథకంలో లబ్దిదారులు మొదటిసారి రూ.10వేలు, రుణం మంజూరు చేస్తారని, మంజూరు చేసిన రుణమును నిర్ణయించిన గడువు లోపు చెల్లించినచో రెండోసారి రూ.20వేలు, మూడోసారి రూ.50వేలు చెల్లిస్తారన్నారు. కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ ఎన్నికల ముందు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మున్సిపల్ ఆధాయం వచ్చే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడంతోపాటు సిబ్బంది సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి విశేష కృషి చేశారు. మున్సిపాలిటీలో అధిక శాతం ఆక్రమణలు, అక్రమ లే ఔట్లపై ప్రత్యేకచర్యలు తీసుకుని ఆక్రమణలను తొలగించడంతోపాటు అక్రమ లే ఔట్లను వేయకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. తనకు ఈ అవార్డు రావడానికి మెప్మా సిబ్బందికి, మున్సిపల్ సిబ్బంది సహకారంతోనే ఏపి స్వానిధి అవార్డు వచ్చినట్లు కమిషనర్ ప్రభాతవార్తకు తెలిపారు. కమిషనర్‌కు అవార్డు రావడం పట్ల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

**ఇటీవల రెండు కేసులలో 8 మందికి జీవిత కాలపు కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా కోర్టులో తీర్పులు వచ్చేలా బాధితుల తరపున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డిని మంగళవారం జిల్లా ఎస్.పి. జగదీష్ క్రైం మీటింగ్‌లో జిల్లాలోని డిఎస్పీలు, సి.ఐ.లు ఎస్సైల సమక్షంలో అభినందిస్తూ, ప్రశంసాపత్రాన్ని ఇవ్వడం జరిగింది.**



02ATP27_02ATP27.qxd 29-10-2024 PM 10:47 Page 1



## జోరుగా సభ్యత్వం

బ్రహ్మసముద్రం, అక్టోబర్ 29 ప్రభాతవార్త



సభ్యత్వం నిర్వహిస్తున్న దృశ్యాలు

తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును గ్రామంలో ఉపాధిహామీ పథకం పని చేస్తున్న కూలీల దగ్గరకే వెళ్లి అవగాహన కల్పిస్తూ, వాటి యొక్క ఉపయోగాలను తెలియజేస్తూ సభ్యత్వ నమోదును బ్రహ్మసముద్రం మండలం కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆదేశాలతో సర్పంచు మల్లెల వనిత మల్లికార్జున, క్లస్టర్ టు అంతే ఓబులేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్రిస్వామి, లక్ష్మన్న, తిమ్మరాజు, చనవల్ల, పార్టీ నాయకులు కలిసి సభ్యత్వం చేయించడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముందస్తు ఆలోచనతో ఒక విజనరితో కార్యకర్తలు బాగుండాలని వారి కుటుంబాలలో వెలుగునివ్వాలని కోరుతూ 2 లక్షలు ఉన్న సభ్యత్వ భీమా రూ.5 లక్షలకు పెంచుతూ ఒక గొప్ప నిర్ణయాన్ని తీసుకున్నారని శాంతే కొండాపురంగ్రామ పంచాయితీలోని మూడు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆగ్రమణకు గురైన వాటిని తొలగించాలి

శెట్టూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త



ఎంపిటిసి జెఐ లింగప్ప

శెట్టూరు మండలం ములకలేడు గ్రామంలో ఐదవ శతాబ్దంలో అప్పటి చోళ రాజులు ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని 1000 ఎకరాల విస్తీర్ణంలో చెరువు నిర్మించడం జరిగింది. కానీ గ్రామంలో కొంతమంది తమ వ్యాపార లావాదేవీల కోసం చెరువుకట్టను రోజురోజుకు ఆక్రమించి వ్యాపార షెడ్లను నిర్మించుకున్నారు. రాబోవు దినాలు గౌరవనీయ శాసనసభ్యులు 114 చెరువులకు నీరు అందించే లక్ష్యంగా పని చేస్తున్నారు. అలాంటప్పుడు చెరువుకు నీళ్ల వచ్చినచో చిన్నచిన్న లీకేజీ అవకాశం ఉందని గ్రామప్రజలు పెద్దలు ప్రభాతవార్తతో తెలియజేశారు. ఇకమీదనైనా సంబంధిత అధికారులు ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించి అక్రమంగా నిర్మించుకున్న షెడ్లను తీసివేయాల్సిందిగా మనకు లేదు ఎంపిటిసి లింగన్న కోరారు.

## జవహర్ నవోదయలో చెస్ పోటీలు

లేపాక్షి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



చెస్ ఆడుతున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. 13 జిల్లాల నుండి 130 మంది చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ నాగరాజు, అంతర్జాతీయ చెస్ ఆర్బిటర్ ఉదయ్‌కుమార్‌నాయుడు, చెస్ రాష్ట్ర పరిశీలకులు ఉమేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ప్రధానంగా ఏటా చదరంగం ఆల మానసిక వికాసాన్ని పెంపొందిస్తుందన్నారు. 13 జిల్లాల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాలల్లో పది మంది చొప్పున చెస్ పోటీలో పాల్గొన్నారు. క్రీడాకారులు 130 మంది నుండి 5 మందిని జాతీయస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఐడిఇ ఆర్బిటర్ ఆది రత్నకుమార్, సీనియర్ నేషనల్ ఆర్బిటర్ శివకృష్ణ, మండల విద్యాధికారి కుళ్లాయప్ప, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మొరార్జియాదవ్, ఆర్గనైజర్ సురేష్, చెస్ రాష్ట్ర పరిశీలకులు ఉమేష్‌కుమార్, ఓరియంటల్ పాఠశాల హెచ్‌ఎం వివిసి గిరి, పిఇటిల సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి వెంకటేష్, దాదాపు 40 మంది పిడిలు, పిఇటిలు పాల్గొన్నారు.

## ఆర్‌జెడి సిసి డాక్టర్ నాగలింగారెడ్డి ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తనిఖీ

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త



కళాశాలలో తనిఖీ చేస్తున్న దృశ్యాలు



జోన్-4 ప్రభుత్వ కళాశాల ఆర్‌జెడిసిసిఇ డాక్టర్ నాగలింగారెడ్డి ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో హాజరు గురించి చర్చించారు. తదనంతరం అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా కళాశాలకు హాజరు కావాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శేషయ్య, పిఆర్‌ఓ డాక్టర్ శ్రీధర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అన్ని వేళలా భరోసాగా ఉంటా..

- ఏ కష్టం వచ్చినా అండగా నేనుంటా.. మాజీ ఎమ్మెల్యేకేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని 1వ వార్డు గూడ్స్‌షెడ్ కొట్టాలకు చెందిన మండల మల్లికార్జున, భార్య మండల మీనాక్షి ఇద్దరు 10 రోజుల వ్యవధిలోనే అనారోగ్యంతో మృతి చెందడం భాధాకరమని విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఏ కష్టం వచ్చినా, అన్ని విధాలుగా అండగా ఉంటానని మృతుల కుటుంబ సభ్యులకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రూ.50వేలు ఆర్థిక సహాయం అందించి భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో వారికి ఏ కష్టం వచ్చినా తన ఇంటి తలుపులు తట్టొచ్చని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతోపాటు వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

## అన్ని దానాల్లో కంటే రక్తదానమే గొప్పది

- ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

- ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపు

- రక్తదానం చేసిన సి శ్రీధర్, ఎస్ఐ సుధాకర్ యాదవ్



రక్తదానం చేస్తున్న పోలీసులు

రామగిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



సర్టిఫికెట్లను అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

అన్ని దానాల్లో కంటే రక్తదానం చాలా గొప్పదని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రామగిరి పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీధర్, రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని పరిటాల శ్రీరామ్, డిఎస్పీలు ప్రారంభించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటడంతోపాటు, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసిఐ శ్రీధర్, ఎస్ఐ సుధాకర్ యాదవ్ గార్లతోపాటు మండల వ్యాప్తంగా ఉన్న యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా మండల వ్యాప్తంగా రక్తదాన శిబిరంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. పోలీసుల విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తుంటారని, ఇలా వారు సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం అభినందనీయమన్నారు. అమర వీరులను స్మరించుకోవటమే కాకుండా పోలీసులు అందించే సేవలు గురించి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని శ్రీరామ్ అభిప్రాయ పడ్డారు.

## ప్రభుత్వం అందిస్తున్న చేనేత పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

- ప్రతి చేనేత కార్మికుడు ముద్ర రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

- నూతన చేనేత జౌళి శాఖ అధికారి రామకృష్ణ

ధర్మవరం, అక్టోబర్ 29 ప్రభాతవార్త



మాట్లాడుతున్న నూతన చేనేత జౌళి శాఖ అధికారి రామకృష్ణ

నూతన సత్యసాయి జిల్లా చేనేత, జౌళి శాఖల అధికారిగా బి.రామకృష్ణ



కార్యక్రమానికి హాజరైన చేనేత కార్మికులు

నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్థానిక చేనేత, జౌళి శాఖ అధికారులు ధర్మవరం పట్టణంలోని తిక్కస్వామి నగర్ సచివాలయ పరిధిలో చేనేత కార్మికులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న చేనేత సంక్షేమ పథకాలు చేనేత కార్మికులు అవగాహన పెంచుకుని వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. చేనేత కార్మికులు నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా సహకార సంఘ సభ్యులకు ప్రభుత్వం నుండి ముడి సరుకుపై ఐదు శాతం జిఎస్టీ రాయితీ అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా త్రిఫ్ట్‌ఫండ్, 100 యూనిట్లవరకు ఉచిత విద్యుత్ ఆర్‌ఎంఎస్ పథకం ద్వారా 15 శాతం యార్న్ సబ్సిడి తదితర ప్రయోజనాలు లబ్ది పొందవచ్చన్నారు. చేనేత కార్మికులందరూ ముద్రారుణాలకు దరఖాస్తు చేసుకోవడం ద్వారా 20 శాతం సబ్సిడి లభిస్తుంది అన్నారు. రా మెటీరియల్ సప్లై పథకం ద్వారా చేనేత సహకార సంఘాల సభ్యలకే కాకుండా వ్యక్తిగత చేనేత కార్మికులకు, చేనేత వ్యవస్థాపకులకు 15 శాతం యార్న్ సబ్సిడి అందుతుందన్నారు. అంతేకాకుండా ముడి సరుకులు చేనేత యంత్రాలను కూడా 90 శాతం సబ్సిడితో అందించే స్కీములు ఉన్నాయని చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 50 సంవత్సరాలు పైబడిన 12712 పెన్షన్ రూపకంగా 4వేలు అందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ఏడి రామకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్ రీజనల్ ఆఫీసర్ రాజారావు, డిఓ రమణారెడ్డి, ఏడిఓలు శీనానాయక్, రాజేశ్వరితో పాటు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటరు జాబితా విడుదల

-కళ్యాణదుర్గంలో 2,31,249 మంది ఓటర్లు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం-154 నియోజకవర్గంలో ఓటరు నమోదు, తొలగింపులు, మార్పులు తరువాత ముసాయిదా ఓటరు జాబితాలను స్థానిక ఎలెక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి విడుదల చేసారని స్థానిక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. విడుదల చేసిన వివరాల మేరకు బ్రహ్మసముద్రం మండలంలో 34,800, కళ్యాణదుర్గం అర్బన్‌లో 36,424,కళ్యాణదుర్గం రూరల్‌లో 38,701 మంది, శెట్టూరులో 34,423 మంది,కుందుర్పిలో 43,992 మంది, కంబదూరులో 42,909 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితాలు నియోజకవర్గ,మండల,బూత్‌లెవెల్ అధికారుల వద్ద అందు బాటులో ఉంటాయని ప్రజలు తమ ఓటును పరిశీలిసుకోవచ్చని తెలిపారు.

## ఇంటర్ యూనివర్శిటి సౌత్ జోన్ క్రీడలకు ఎంపికైన కేటీఎస్ విద్యార్థి

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన వై.గణేష్ శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయం తరుపున ఇంటర్ యూనివర్శిటి సౌత్‌జోన్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.రఘురామమూర్తి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విద్యార్థి క్రైస్ట్ యూనివర్శిటి బెంగళూరు నందు నవంబర్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరిగే పోటీల్లో పాల్గొంటాడని, ఈ విధంగా కళాశాల నుంచి ఈ క్రీడాకారుడు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల వ్యాయామ అధ్యాపకులు ప్రశాంత్ ఇతర అధ్యాపకులు గణేస్‌కి అభినందనలు తెలియజేశారు.

## టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి

ధర్మవరం రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త



రిటైర్డ్ అంధత్వ నివారణ అధికారి డా.ఎస్.నరసింహులు

దీపావళి పండుగ రోజున టపాసులు కాల్చినప్పుడు కుటుంబ సభ్యులతో పాటు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలను పాటించి, దీపావళి ఆనందంగా జరుపుకోవాలని రిటైర్డ్ అంధత్వ నివారణ అధికారి డా.ఎస్.నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ కాలనీలో గల మధు కన్ను అండ్ వృద్ధుల వైద్య శాలలో దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రజలకు టపాసులు కాల్చేసమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వారు వివరించారు. తొలుత ధర్మవరం పట్టణము, గ్రామ ప్రజలకు వారు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ రోజున బాణాసంచా కాల్చే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని, తీసుకోకపోతే ముఖానికి గాయాలు, కంటికి గాయాలు అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. కంటిలోని నల్లగుడ్డుకు గాయం కాకుండా చూసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఒక్కోసారి బాణ సంచాలు పేల్చేటప్పుడు ఎవరైనా కను గ్రుడ్డిపై తగిలితే కనుగుడ్డు పగిలిపోవడంతోపాటు కంటి చూపు పూర్తిగా కోల్పోతారని తెలిపారు. ప్రతి ఇంటి ముందర పిల్లలు కానీ, యువతియువకులు కానీ బాణాసంచా కాల్చేటప్పుడు కుటుంబ సభ్యులు దగ్గరుండాలని తెలిపారు. కావున ప్రజలందరూ పై విషయాలను గమనించి ప్రమాదాలు లేకుండా దీపావళి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని వారు కోరారు.

## ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు చాబాల విద్యార్థిని రోహిత

-అభినందించిన సర్పంచ్, పాఠశాల హెచ్‌ఎం, పీడీ

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రోహిత

వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రోహిత అనే విద్యార్థిని ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్రప్ప, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మిప్రసాద్ మంగళవారం తెలిపారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఖోఖో అండర్-17 ఖోఖో పోటీల్లో పాల్గొన్న రోహిత అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా జట్టులో స్థానం దక్కించుకుందన్నారు. విద్యార్థిని రోహితను గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్‌తోపాటు పాఠశాల హెచ్‌ఎం, పీడీ, గ్రామస్థులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ బాగా రాణించాలని ఆకాంక్షించారు.

## ఉరవకొండ నియోజకవర్గంలో 2,24,580 మంది ఓటర్లు

-పురుషులు 1,10,664, మహిళలు 1,13,888 మంది

-ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసిన అధికారులు

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 2,24,580కు చేరింది. ఇందులో పురుష ఓటర్లు 1,10,664 మంది, మహిళా ఓటర్లు 1,13,888 మంది, థర్డ్ జండర్ ఓటర్లు 28 మంది ఉన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్-2025కు సంబంధించి మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల చేశారు. ఈక్రమంలో ఉరవకొండ నియోజకవర్గంలో ఓటర్ల వివరాలను తహశీల్దార్ ఎన్.మహబూబ్‌బాషా వెల్లడించారు. ఉరవకొండ మడలంలో 67,963 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 32,880 మంది, మహిళలు 35,075 మంది, థర్డ్ జండర్స్ 8 మంది ఉన్నారన్నారు. విడపనకల్లు మండలంలో 44,293 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 22,148 మంది, మహిళలు 22,137 మంది, థర్డ్ జండర్స్ 8 మంది ఉన్నారన్నారు. వజ్రకరూరు మండలంలో 43,559 మంది ఓటర్లు ఉండగా అందులో 21,678 మంది, మహిళలు 21,876 మంది, థర్డ్ జండర్స్ 5 మంది ఉన్నారన్నారు. బెలుగుప్ప మండలంలో 36,487 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 18,003 మంది, మహిళలు 18,484 మంది ఉన్నారన్నారు. కూడేరు మండలంలో 32,278 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 15,955 మంది, మహిళలు 16,316 మంది, థర్డ్ జండర్స్ 7 మంది ఉన్నారన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా నియోజకవర్గం, మండలం, బూత్ లెవెల్ అధికారి స్థాయిలో అందుబాటులో ఉంటాయని ప్రజలు తమ ఓటును పరిశీలించుకోవచ్చన్నారు. కొత్తగా ఓటు ధరఖాస్తుకు డిసెంబర్ 15 వరకు గడువు ఉందని, తుది ఓటర్ల జాబితా 2025 జనవరి 15న ప్రకటించడం జరుగుతుందన్నారు. కొత్తగా ఓటరు నమోదుకు 2025 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాల వయసు నిండిన లేదా నిండుతున్నవారు అర్హులన్నారు. ధరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా తహశీల్దార్ కార్యాలయంలో, బూత్ లెవెల్ అధికారులవద్ద చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ ద్వారా నేషనల్ ఓటర్స్ సర్వీస్ పోర్టల్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్‌విఎస్‌పి.ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా వివరించారు.

## ఆర్‌జెడి, డిఇఓలను సత్కరించిన వైఎస్‌ఆర్‌సిపి నేతలు

పుట్టపర్తి (కల్చరల్), అక్టోబర్ 29, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా వైఎస్‌ఆర్‌టిఎ నాయకులు కడప ఆర్‌జెడి శ్యాములు, శ్రీసత్యసాయి జిల్లా నూతన డిఇఓ కిష్టప్పలను మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆత్మీయ సత్కారం చేశారు. వైఎస్‌ఆర్‌టిఎ శ్రీసత్యసాయిజిల్లా అధ్యక్షులు పి.వి.రమణరెడ్డి ఆధ్వర్యంలో వారికి ఘనస్వాగతం పలికారు. విద్యావ్యవస్థ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ సంపూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కేశప్ప,రామ్మోహన్, హర్షవర్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజేష్,గోపాల్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, సుబ్బారెడ్డి, సురేష్,రామిరెడ్డి, మహేష్, రాజగోపాల్, వాసు,శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌జెడి శ్యాముల్, డిఇఓ కిష్టప్పలను సత్కరిస్తున్న వైఎస్‌ఆర్‌టిఎ నాయకులు

## గాలిని కలిసిన వైసీపీ మండల నాయకులు

డి.హీరేహాళ్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



గాలితో చర్చిస్తున్న మైనార్టీ నాయకుడు ఖాసింపీరా

కర్ణాటక బిజెపి నాయకుడు గాలి జనార్ధన్‌రెడ్డి, శ్రీరాములు, కాపు రామచంద్రారెడ్డితో కలిసి డి.హీరేహాళ్ మండల పరిధిలోని మలపనగుడి గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా మండల వైసీపీ నాయకులు వారికిని కలుసుకొని సన్మానించారు. మంగళవారం డి.హీరేహాళ్ మండలం మలపనగుడి గ్రామాన్ని సందర్శించిన గాలి ఆయన మిత్రులను వైసీపీ మండల కన్వీనర్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కలుసుకొని వారితో మాట మంతికలిపి సన్మానించారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో వారి కార్యకలాపాలు సాగించేందుకు అడుగులు



గాలి జనార్దన్‌రెడ్డి, శ్రీరాములు, కాపు రామచంద్రారెడ్డిలను సన్మానిస్తున్న మండల వైసీపీ నాయకులు

వేస్తున్నట్లు మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు ఖాసింపీరా, గిడ్డ మల్లికార్జున తదితరులు వారితో కలిసి పలు విషయాలను చర్చించారు. భవిష్యత్తులో జాతీయ పార్టీ బిజెపితో కలిసి ముందుకు సాగే విధంగా మండల నాయకులతో చర్చించినట్లు సమాచారం.

## విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు...

డి.హీరేహాళ్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



విజిలెన్స్ అధికారులు సీజ్ చేసిన టిప్పర్, హిటాచి



అక్రమ మట్టి తవ్వకాలను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ శాఖ అధికారులు చేపట్టిన ఆకస్మిక దాడుల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి తరలిస్తున్న ఒక టిప్పర్, హిటాచి వాహనాలను విజిలెన్స్ అధికారి రాజశేఖర్ బృందం సీజ్ చేశారు. మంగళవారం డి.హీరేహాళ్ మండలం సోమలాపురం వద్ద గంగమ్మ వాగులో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుపుతున్న ప్రాంతంలో విజిలెన్స్ బృందం ఆకస్మికదాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఈ బృందం తవ్వకాలు ప్రాంతాన్ని పరిశీలించి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎంత మేర అక్రమ మట్టిని తవ్వారన్న అంచనాలు వేశారు. అనంతరం విజిలెన్స్ బృందం డి.హీరేహాళ్ మండల కేంద్రంకు చేరుకొని రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు సమక్షంలలో ప్రాథమిక పంచనామా అనంతరం సీజ్ చేసిన వాహనాలను రెవెన్యూ అధికారుల సహకారంతో డి.హీరేహాళ్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు విజిలెన్స్ బృందం అధికారి తెలిపారు. అధికార పార్టీకి చెందిన అక్రమ మట్టి తరలింపుదారులు రెవెన్యూ, పోలీస్ స్టేషన్లో అధికారులతో పైరవీలు చేసినప్పటికి వారి ప్రయత్నాలు ఫలించలేదు. తాము మట్టిని సోమలాపురం వద్ద ఉన్న రైల్వేయాడుకు తరలిస్తున్నామని, ఇతర ప్రాంతాలకు తరలించడం లేదని వారు అధికారుల వద్ద వాపోయారు. ఈ ప్రాంతంలో మట్టి తవ్వకాలు జరపరాదని రెవెన్యూ అధికారులు గత రెండు రోజుల క్రితం మట్టి తరలింపు దారులకు సూచించినప్పటికి వారు అధికారులు మాటను బేఖాతారు చేశారు. తెలుగు తమ్ముళ్ల దందాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందని భావితరాలకు అవసరమైన ఇసుక, మట్టి, మైనింగ్ లాంటి సంపదను దోచేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి పాలకులు చేసిన దందాలను ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో తెలుగు తమ్ముళ్ల కొనసాగిస్తూ దోచుకుంటూ దొందూ దొందే అన్న దానిని నిరూపిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఈ రహదారి సొగసు చూడ తరమా

రాయదుర్గం, అక్టోబరు 29 ప్రభాతవార్త:



జనవాసుల మధ్య రహదారి దుస్థితి

ఇదివాగు కాదండి రహదారి ఇది ఎక్కడో కూడా కాదు రాయదుర్గం పట్టణంలోని పేరుగాంచిన టీచర్స్ కాలనీలోని రహదారి దుస్థితి ఇలా తయారైంది. ఈ రహదారిపై ప్రయాణం చేయలేకపోతున్నామని అడుగు తీసి అడుగు వేయాలన్న బురదలో కాళ్లు దురుక్కుటున్నాయని నడవలేకపోతున్నామని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారులు, పాలకులు ఈ రహదారిపై తిరుగుతున్న మరమ్మత్తులు చేయించడంలో విఫలమవుతున్నారని, వెంటనే మరమ్మత్తులు చేయించి తమకు ఇబ్బందులు తొలగించాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ రహదారి గుండా సమీపంలోని ఆంజినేయస్వామి దేవాలయంకు దర్శనానికి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నామని మహిళా భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు రహదారి బాగు చేయించి తమ ఇబ్బందులు తొలగించాలని వారు కోరుతున్నారు.

## కళ్యాణదుర్గంలో జనసేన నాయకుడు నాగబాబు పుట్టిన రోజు వేడుకలు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

పట్టణంలోని టీ కూడలిలో మంగళవారం రాత్రి జనసేన అధికార ప్రతినిధి,, సినీ నటుడు నాగబాబు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బాల్యం రాజేష్;,జిల్లా ప్రధాన కార్యదర్శి నరనయ్య, బిజెపి ఇన్‌చార్జి ముప్పూరి దేవరాజ్, మండల,పట్టణస్థాయి నాయకులు పాల్గొన్నారు.



జనసేన అధ్వర్యంలో నాగబాబు పుట్టినరోజు జరుపుకుంటున్న దృశ్యం

04ATP29_04ATP29.qxd 29-10-2024 PM 11:00 Page 1



# ఎస్ఎస్ఆర్-2025 డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల

## - జిల్లాలో 20,20,441 మంది ఓటర్లు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం ఎస్ఎస్ఆర్-2025 డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 20,20,441 మంది ఓటర్లు వున్నారన్నారు. జిల్లాలో 2,226 పోలింగ్ స్టేషన్ల పరిధిలో పురుష ఓటర్లు 9,98,784 మంది, మహిళా ఓటర్లు 10,21,412 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 245 మంది వున్నారన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను విడుదల చేశామన్నారు. ఫైనల్ పబ్లికేషన్ 2025 జనవరి 6న విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈఆర్ఒలు డ్రాఫ్ట్ పబ్లికేషన్లను విడుదల చేసి ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గంలో 296 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,30,558 మంది పురుష ఓటర్లు, 1,33,409 మంది మహిళా ఓటర్లు, 42 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,64,009 మంది ఓటర్లు వున్నారన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 260 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,10,702 మంది పురుష ఓటర్లు, 1,13,905 మంది మహిళా ఓటర్లు, 28 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,24,635 మంది ఓటర్లు వున్నారన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో 276 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,33,021 మంది పురుష ఓటర్లు, 1,37,804 మంది మహిళా ఓటర్లు, 74 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,70,899 మంది ఓటర్లు వున్నారన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో 274 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,23,513 మంది పురుష ఓటర్లు, 1,25,509 మంది మహిళా ఓటర్లు, 25 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,49,047 మంది ఓటర్లు వున్నారన్నారు. శింగనమల నియోజకవర్గంలో 293 పోలిం గ్ స్టేషన్లు వుండగా అందులో 1,23,266 మంది పురుష ఓటర్లు, 1,24, 682 మంది మహిళా ఓటర్లు, 29 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,47,977 మంది ఓటర్లు వున్నారన్నారు. అనం తపురం నియోజక వర్గంలో 285 పోలింగ్ స్టేషన్లు



ఎస్ఎస్ఆర్-2025 డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

వుండ గా అందులో 1,37,943 మంది పురుష ఓటర్లు, 1,43,786 మంది మహిళా ఓటర్లు, 28 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,81,757 మంది ఓటర్లు వున్నారన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 261 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,14,603 మంది పురుష ఓటర్లు, 1,16,639 మంది మహిళా ఓటర్లు, 5 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,31,249 మంది ఓటర్లు వున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 281 పోలింగ్ స్టేషన్లు వుండగా అందులో 1,25,178 మంది పురుష ఓటర్లు, 1,25,678 మంది మహిళా ఓటర్లు, 12 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,50,868 మంది ఓటర్లు వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ ఏ.మలోల, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ కనకరాజు, ఈడిటిలు సుజాత, వరప్రసాద్, సువర్ణ, రామకృష్ణ, నాగేంద్ర, హాబీబా, ఆంజనేయప్రసాద్, ఐటి ప్రోగ్రామ్ ఇంజనీర్ శివశంకర్ పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆలోచనలు నూతన ఆవిష్కరణలకు నాంది కావాలి

## - జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

విద్యార్థుల ఆలోచనలు నూతన ఆవిష్కరణలకు నాంది కావాలని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు సూచించారు. జెఎన్‌టియుఏ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో డైనమిక్స్ 2కె24 ప్రదర్శనను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్‌టియుఏ విసి సుదర్శ న్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేషనల్ టెక్నికల్ ఇంపోజియం ద్వారా విద్యార్థులు తమ నాలెడ్జిని పరీక్షించుకునేందుకు దోహద పడుతా యన్నారు. అధ్యాపకులతోపాటు విద్యార్తులు పరిశోధల మీద దృష్టి సారించాలని సూచిం చారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం కాకుండా విద్యార్థులు పరిశోధనలవైపు దృష్టిసారించి దేశాభివృద్ధికి తమవంతు దృష్టి సారించాలని సూచించారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో విద్యార్థులు హార్డ్‌వర్క్ చేసి అనేక అవకాశాలను అంది పుచ్చుకోవాలన్నారు. డిఆర్‌డిఓ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ హరివెంకటేష్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ నైపుణ్యతను ఈ సదస్సు ద్వారా తోటి విద్యార్థులకు వివరించాలని సూచించారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. తమ జ్ఞానానికి పరీక్ష లాంటివి ఇలాంటి సదస్సు



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు

లని సూచించారు. ఈ సందర్భంగా విసి సుదర్శన్‌రావు చేతులు మీదుగా సావనీర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెఎన్‌టియుఏ ప్రిన్సిపాల్ చెన్నారెడ్డితోపాటు కోఆర్డినేటర్లు చంద్రమోహన్‌రెడ్డి డాక్టర్ ఓం ప్రకాష్, మెకానికల్ హెచ్ఓడి కళ్యాణి రాధతోపాటు పలువురు విభాగాల హెచ్ఓడిలు, కోఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సుకు విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# ప్రాణమించ్చినారా... పోలీసు అమరవీరుల్లారా...

## - శ్రీసత్యసాయి జిల్లాలో అమరులైన ఇద్దరు పోలీసులు - నక్సల్స్ కాల్పుల్లో కానిస్టేబుల్ చంద్రశేఖర్ మృతి - పోలీస్ కంట్రోల్‌రూంలోనే కానిస్టేబుల్ బాబా వలిని హతమార్చిన నక్సల్స్ - బాధితకుటుంబాలకు అం డగా జిల్లాఎస్‌పి రత్న - పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో నివాళులు

పుట్టపర్తి (కలెక్టరేట్), అక్టోబర్ 29, ప్రభాతవార్త

గాయాలే...గేయాలై...

శోకాలే..శ్లోకాలై..ప్రాణమిచ్చినారా... వీరులయ్యి మీరు... చరితార్థులైనారా... అంటూ పోలీసు అమరవీరుల త్యాగాలను శ్రీసత్యసాయిజిల్లా పోలీస్ యంత్రాంగంతో పాటు ప్రజానికంస్మరించుకుంటున్నది. శాంతి భద్రతల పరిరక్షణ ...క్రమశిక్షణకు పెట్టింది పేరైన పోలీస్ శాఖలో ఏ చిన్న ఉద్యోగం చేసిన వారైనా సమాజానికి దేశానికి వారు గర్వకారణమే. అచ్చంగా అలాంటి నిబద్ధత..దేశభక్తి స్ఫూర్తితో పని చేసిన శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన ఇద్దరు పోలీసులు విధి నిర్వహణలో నక్సల్స్ దుశ్చర్యలకు బలైపోయారు. తమ ప్రాణత్యాగంతో చరితార్థులై..శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ శాఖ చరిత్రలో అమరులయ్యారు.



నక్సల్స్ చేతిలో మృతిచెందిన కానిస్టేబుల్ బాబావలి (ఫైల్‌పోటో)



నక్సల్ ఎదురు కాల్పుల్లో బలైపో యిన కానిస్టేబుల్ చంద్రశేఖర్ (ఫైల్‌పోటో)



చంద్రశేఖర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న జిల్లా ఎస్‌పి వి.రత్న (ఫైల్‌ఫోటో)

**ఆ ఇద్దరు ఖాకీలు అంకితభావానికి మారుపేరు :** సాహసమే ఊపిరిగా సాగిపోయే పోలీసు విధి నిర్వహణలో నిత్యం అనేక సవాళ్ళను ఎదుర్కొంటు ఉంటారు. ఒక్కోసారి అరాచక శక్తుల చేతుల్లో ప్రాణాలు కోల్పోతారు. శ్రీ సత్యసాయి జిల్లాలోకూడా అంకితభావం కలిగిన ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్ళు నక్సల్ దురాగతాలకు బలైపోయారు. ముదిగుబ్బ మండల కేంద్రానికి చెందిన బాబావలి రు(32), కానిస్టేబుల్‌గా అనంతపురంలో పని చేసేవారు. ఈ క్రమంలో 2003 జనవరి 18న అనంతపురం పోలీస్ కంట్రోల్ రూమ్‌లో విధినిర్వహణలో ఉన్న బాబావలిని నక్సలైట్లు అక్కడికక్కడే కాల్చి చంపడం అప్పట్లో సంచలనమైంది. దీంతో ఆయన కుటుంబం శోకసంద్రంలో మునిగి పోయింది. ఈ సంఘటనతో పోలీసు కుటు ంబాలు భయాందోళనలతో తల్లడిల్లిపోయాయి. బాబావలికి భార్య సాదక్‌నీ, ఓ కుమారుడు, ఓ కుమార్తె ఉన్నారు. సంఘటన జరిగిన అనంతరం పోలీసు ఉన్నతాధికారులు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ధైర్యంచెప్పారు. దీంతో పాటు జిల్లాలో నక్సల్స్ పాల్పడిన మరో దుర్ఘటనతో జిల్లా మొత్తం ఉలిక్కిపడింది. 2003 సెప్టెంబర్ 31న పుట్టపర్తి మండలం బీడుపల్లికి చెందని కానిస్టేబుల్ చంద్రశేఖర్ (35)ను నక్సల్స్ దారుణంగాకాల్చి చంపారు. ధైర్యానికి, అంకితభావానికి మారుపేరైన చంద్రశేఖర్‌ను నక్సల్స్ కిడ్నాప్ చేశారు. రామగిరి అటవీ ప్రాంతంలోనికంకర మిషన్ సమీపంలో జరిగిన ఎదురు కాల్పుల్లో కానిస్టేబుల్ చంద్రశేఖర్ నక్సల్స్ చేతిలో హతమయ్యారు. ఈ రెండు సంఘటనలతో తీవ్ర ఆందోళన చెందుతున్న బాధిత కుటుంబాలకు జిల్లాపోలీసు ఉన్నతాధికారులు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. చంద్రశేఖర్‌కు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

**పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి - జిల్లా ఎస్‌పి వి.రత్న**

"పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరులైన ఈ ఇద్దరు కానిస్టేబుళ్ళ త్యాగాలను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం. ఈ రెండు సంఘటనల్లో బలైపోయిన పోలీసు అమరవీరుల స్వగ్రామాలకు నేనుస్వయంగా వెళ్ళాను. పోలీసు అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించాను. బాధిత కుటుంబాలను పరామర్శించాను. వారిలో ఆత్మస్థైర్యం నింపే ప్రయత్నం చేశాను. ఎల్లప్పుడు అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చాను. అమరులైన పోలీసు కుటుంబాలకు పోలీస్ శాఖ వెన్నంటి ఉంటుంది."

# ఎన్నికల్లో నా కోసం పని చేసినా.. పని చేయకపోయినా టిడిపి వారంతా నా వారే

## - వారు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు.. కొన్ని కారణాలతో నాకు సహకరించకపోయి ఉండొచ్చు అయినా నేను అవి మనస్సులో పెట్టుకోను - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



సభ్యత్వ నమోదు దృశ్యం

అనంతపురం అర్బన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

గడిచిన ఎన్నికల్లో నాకోసం పని చేసినా.. చేయకపోయినా.. టిడిపిలో ఉన్న వారంతా నా వారేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. టిడిపి సభ్యత్వ నమో దుపై ఆయన అనంతపురం అర్బన్ టిడిపి కార్యాల యంలో పార్టీ కీలక నాయకులతో సమావేశం నిర్వహించారు. ఉద యం, సాయంత్రం రెండు విడతలుగా ఈ సమావేశం జరిగిం ది. అర్బన్ నియోజకవర్గానికి చెందిన కీకల నాయకు లంతా ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేశారని, చాలా మంది కేసులు కూడా ఎదుర్కొన్నారని, అయితే అనుకోని కారణాలతో వారు కొంచెం స్తబ్దతగా మారారని అన్నారు. కొత్తగా వచ్చానని నాకు కొందరు సహ కరించలేదని, మరికొందరు సహకరించి గెలిపించారని అయినా నేను ఎవరిని వేరు భావంతో చూడటం లేదన్నారు. పార్టీలో గత కొన్ని రోజులుగా కష్ట పడిన వారంతా నా వారే నని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్టీ అధిష్టానం మనపై టిడిపి సభ్య త్వ నమోదు అనే ఒక పెద్ద బాధ్యతను పెట్టిందని దగ్గుపాటి అన్నారు. నాయ కులంతా కష్టపడి పని చేసి సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొనాల న్నారు. మనమంతా కార్యకర్తలను కలుసు కునేందుకు ఇదో మంచి అవకా శమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# టిడిపి అర్బన్ పార్టీ ఆఫీసులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమీక్ష

## - సమావేశంకు హాజరైన డాక్టర్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మి ప్రసాద్

అనంతపురం అర్బన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కీలక టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి 20 యూనిట్ డివిజన్ ఇన్‌చార్జ్ డా.పి.ఎం.లక్ష్మిప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టిడిపి నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పని చేసే టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. చాలా మంది పట్టణ వాసులు టిడిపి సభ్యత్వ నమోదు కొరకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఎన్నికల్లో పనిచేయని పని చేసిన ప్రతి కార్యకర్త తన కుటుంబ సభ్యుడే అని పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ పరిశీలకుడు లక్ష్మినారాయణ కార్పోరేటర్లు టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు యూనిట్ ఇన్‌చార్జ్‌లు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఊరూరా గొలుసు..అబ్కారీ అంటే అలుసు

యాడికి(తాడిపత్రి), అక్టోబరు 29, ప్రభాతవార్తః గొలుసు దుకాణాలకు మద్యం విక్రయించే మద్యం దుకాణాలకు రూ. 5 లక్షలు జరిమానా విధిస్తామని, రెండోసారి నిబంధనలు అతిక్రమిస్తే అనుమతులు రద్దు చేస్తామని, గరిష్ఠ ధర కంటే ఎక్కువ అమ్మితే ఉపేక్షించేది లేదని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే మద్యంపై నిఘా పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసార మాధ్యమాల ద్వారా చెబుతున్నా ఇవేవీ క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ఆయన అక్కడ చెబుతున్నదానికి పూర్తి విరుద్ధంగా క్షేత్రస్థాయిలో జరుగుతోంది. ఊరూరా గొలుసు దుకాణాలు వెలుస్తున్నా, ఈ గొలుసు దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్ముతున్నా అబ్కారీ శాఖ చోద్యం చూస్తోంది. యాడికిలోని బుగ్గరోడ్డు, అంబేద్కర్ కాలనీ, కుంట, పుప్పాలలో రెండు చోట్ల, పుప్పాల తాండ, బోయరెడ్డిపల్లిలో రెండు చోట్ల, చింతలా యపల్లిలో రెండు చోట్ల, బోగాలకట్ట కొత్తరూముల్లో రెండు చోట్ల, నగరూరు ఆటోస్టాండ్ వద్ద, వెంగన్నపల్లిలో ఒకచోట, వేములపాడులో ఒక చోట, కోనుప్పలపాడులో రెండు చోట్ల, గుడిపాడులో మూడు చోట్ల, పెద్దపేటలో ఒకచోట గొలుసు దుకాణాలు వెలిసి, ఇళ్ల మధ్యన మద్యం విక్ర యాలు సాగు తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. అబ్కారీ శాఖ అటువైపు కన్నెత్తి చూడకపోవడంతోనే రాయలచెరువులోని చందన గేటు వద్ద, ఊరూరా..వీధి వీధిన గొలుసు దుకాణాలు వెలిశాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తుండగా, ఎమ్మార్పీ ధర కంటే రూ.20లు నుంచి రూ.30లు ఎక్కువగా అమ్ముతున్నారని మందుబాబులు వాపోతున్నారు.

ఇక ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించే లారీలు ఎక్కువగా ఉన్న రాయలచెరువు, గుడిపాడులకు కర్నా టక మద్యం ఎక్కువగా వస్తోందని, గుడిపాడు వద్ద సాగర్ సిమెంట్స్‌కు వచ్చే లారీల్లోనూ, ఇతర ప్రాంతాల నుంచి రాయలచెరువుకు వచ్చే లారీ ల్లోనూ కర్నాటక మ ద్యం సరఫరా అవుతోందని వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటి కైనా అబ్కారీ శాఖ ఈ గొలుసు దుకాణాలపై దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు.

# శ్రీజలదుర్గమ్మ ఆలయం సమగ్ర అభివృద్ధి చేస్తాం - నూతన పాలకమండలి వెల్లడి

హిందూపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

హిందూపురం పరిసర ప్రాంతాల్లో రాజకీయ రంగంతో పాటు ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాల్లో సాదుచెట్టి సంఘం ఎంతో కీర్తి ప్రతిష్టలు పొందింది. వీరి నిర్వహణలో పట్టణంలోని మెయిన్‌బజార్‌లో భక్తుల కొంగు బంగారంగా పూజలందుకుంటున్న శ్రీజలదుర్గమ్మ దేవాలయంకు టిడిపి సీనియర్ నాయకులు జెఇ వెంకటస్వామి ఆధ్వర్యంలో నూతన పాలకమండలి ఏర్పాటైంది. ఈ సందర్భంగా మంగళవారం దేవాలయం వద్ద ఆలయ కమిటీ అధ్యక్షులు మునిరాజు, ముఖ్య సలహాదారులు జెవి వేణుగోపాల్ మీడియాతో మాట్లాడారు.

అమ్మవారి ఆశీస్సు లు, పెద్దలు, దాతల సహకారంతో ఆలయం అభివృద్ధికి పూర్తిస్థాయి కృషి చేస్తామని మునిరాజ్ ప్రకటించారు. ముఖ్యంగా తన తిరుమల ఎస్టేట్‌లో ఒకప్లాట్‌ను దేవాలయానికి విరాళంగా ఇస్తున్నట్లు వెల్లడించారు. కాగా మొట్ట మొదట ప్రాధాన్యత కింద ఆలయం గోపుర కలశ శంకుస్థాపన కార్యక్రమాన్ని చేయనున్నట్లు తెలిపారు. దీంతో పాటు దీపోత్స వం కూడా పెద్దఎత్తున నిర్వహించనున్నామన్నారు. జెవి వేణుగోపాల్ మాట్లాడుతూ ఆలయం నూతన కమిటీకి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. త్వరలో జరగనున్న దీపోత్స వం విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు సోమశేఖర్, కోశాధికారి రమేష్‌బాబు, జాయింట్ సెక్రటరీ సునీల్, భాగ్యమ్మ, ముఖ్య సలహాదారులు జిసి శ్రీధర్, జిబికె మంజునాథ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాం అంజదేస్తున్న డా. పిఎం లక్ష్మిప్రసాద్

# డిఈఓకు శుభాకాంక్షలు



డిఈఓకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా ఎం.ప్రసాద్‌బాబు బాద్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం ఆప్టా నాయకులు డిఈఓను కలిసి పుష్పగుచ్ఛం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్టా జిల్లా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, ప్రభాకర్‌రెడ్డి, శంకరమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై జిల్లా కలెక్టర్‌తో సమావేశమైన ఎమ్మెల్యే



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గ అభి వృద్ధిపై ఎమ్మెల్యే కందికు ంట వెంకట ప్రసాద్ మంగళ వా రం సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్‌తో కలెక్టర్ క్యాం పు కార్యాల యంలో సమావే శమయ్యారు. ప్రధానంగా తలు పుల, ఎన్‌పి.కుంట మండ లాలకు సాగు, తాగునీరు అందించే విష యమై, గాండ్లపెంట మండ లానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని విడుదల చేసే విషయంపై, ప్రము ఖ ప్రసిద్ధి గాంచిన లక్ష్మినరసింహస్వామి బృగతీర్థం పనులపై మాట్లాడారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారి, మంచి నీటి సమస్యలపై చర్చించారు. అదనంగా నిధులు కేటా యింపు విషయంతోపాటు నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కలెక్టర్, ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీల్లో ప్రతిభకనపరిచిన విద్యార్థిని



బాస్కెట్బాల్ పోటీల్లో ప్రతిభ కనపరిచన విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 29 ప్రబాతవార్త

రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీ ల్లో ఈ నెల 26 నుండి 28 వరకు వెస్ట్‌గోదావరి జిల్లా మార్టే రు నందు జరిగిన స్కూల్‌గేమ్ ఫెడరేషన్ అండర్ 17 బాస్కె ట్బాల్ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో మన అనంతపురం జిల్లా బాలికల జట్టు అద్వితీయమైన ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితియ స్థానం సాదించి వెండి పథకం సాదించి అనంతపురం జిల్లాకు, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థిని పి.నాగనందిని జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి జట్టు గెలుపులో కీలక పాత్ర వహించింది.నాగనందిని పాఠశాల ఇన్‌చార్జి ప్రదానోపాధ్యాయులు నాగరా జుగౌడ్, గోపాల్‌రెడ్డి పిడి,లలితమ్మ పిడి, ఉపాధ్యాయులు రవీంద్ర, నీలకంఠరెడ్డి, దివాకర్‌రెడ్డి, పెద్దన్న, పుల్లన్న,ఆనంద్ తదితిరులు నాగనందిని ని అభినందించారు.

# వేరుశనగ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## - ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.చిన్నప్ప యాదవ్

శింగనమల, అక్టోబర్ 29 ప్రభాతవార్త

వేరుశనగ 44 కిలోల బస్తా 3,500 రూపాయలతో రైతు భరోసా కేంద్రం ద్వారా ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.చిన్నప్ప యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని మట్లగొంది, కల్లుమడి గ్రామాల్లో ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి వేరుశన క్కాయ లు, పత్తి పంట, ఆముదం పటలను పరనిశ్శలించి అనంతరం కల్లు మడి రైతు భరోసా కేంద్రంలో గుత్తి వ్యవసాయ శాఖ ఏడిఏ వెంకటరాముడు, మండల ఏఓ అన్వేష్‌ని కలిసి వినతిపత్రంఅందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలకు రైతులు పంటలు నష్టపోయారని పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక అప్పుల పాలు అవుతు న్నారని, కావున ప్రభుత్వం గత సంవత్సరం 44 కిలోల బస్తా 3,500 ఉంటే ఈ రోజు అదే 44 కిలోల బస్తా 2వేలకు అడిగే పరిస్థితి లేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టం రాకుండా మద్దతు ధరను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వెంకట రెడ్డి, రామసుబ్బారెడ్డి, రైతులు గురుమూర్తి, చంద్రమో హన్, సురేష్, ఓబులేసు, నల్లప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



వేరుశనక్కాయలను పరిశీలిస్తున్న ఏపి రైతు సంఘం నేతలు

# యధేచ్ఛగా అనధికార పర్మిట్ రూములు

## - మందుబాబులను కూర్చోబెట్టి మద్యం తాగిస్తున్న వైనం - పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

గుంతకల్లు, అక్టోబర్ 29 ప్రభాతవార్త

పర్మిట్ రూములతో మాకు పనేముందీ అని అనుకున్నారో ఏమో మద్యం షాపు నిర్వాహకులు. యధేచ్ఛగా అనధికార పర్మిట్ రూములను నిర్వహిస్తున్నారు. మందుబాబులను మద్యం షాపు వెనుక రూములోనే దర్జాగా కూర్చోబెట్టి తాగిస్తున్నారు. కొత్త బస్టాండ్ ఎదురుగా వున్న ఓ వైన్‌షాపులో మందుబాబులు కూర్చుని మద్యం తాగుతున్న దృశ్యం ప్రభాతవార్త కంట పడింది. ఈ వైన్‌షాపు నిర్వాహకులకు ఓ ప్రజాప్రతినిధి అండదండలు వుండడంతో సంబంధిత శాఖ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నార్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే అజంతా సర్కిల్‌లోని ఓ వైన్ షాపులో పర్మిట్ రూము నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వలేదు. ఒకపక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, బెల్ట్‌షాపులతో పాటు పర్మిట్ రూము నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అయినా ఇవేవి పట్టనట్లు కొంత మంది మద్యం షాపు నిర్వాహకులు ఈ పర్మిట్ రూములకు తెర తీశారు. అంతేకాకుండా కొన్నిచోట్ల పట్టణంలోను పలు గ్రామాల్లో బెల్ట్‌షాపులు కూడా నిర్వహిస్తున్నట్లు సమాచారం.



రూములో మద్యం తాగిస్తున్న దృశ్యం